# THE WORD OF TRUTH

# మీకొక సదవకాశము!

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న 'సత్య వాణి' యను రేడియో కార్యక్రమముద్వారా లక్షలాది ప్రజలు గొప్ప ఆత్మీయ మేలులను పొంది యున్నారు. మరికొందరు మేము ప్రచురించిన తెలుగు పుస్తకములద్వారా మేలుపొంది యున్నారు.

మీరు బైబిలు సత్యములను సులువుగా గ్రహించు నిమిత్తము మేము ముద్రించిన సత్యవాణి రేడియో ప్రసంగములు, తదితర పుస్తకములు 25 రకములు మావద్ద ఉన్నవి. అవియేగాక రాబోవు రెండు సంవత్సరములలోను సత్యవాక్కు మాసపత్రికను మీరు క్రమముగా పొందవలెనంటే ఈ దిగువ చిరునామాకు రూ. 10/- లు మాత్రము పోస్టేజీ ఖర్చులకు పంపించి మీ పేరు నమోదు చేయించుకొనండి! మీ యింటిలో ఒక మినీ క్రైస్తవ గ్రంథాలయాన్ని తెరవండి!!

**SATYA VANI**
(P.O. Box 80) Seshagiri Rao St.
KAKINADA–533 004

గమనిక :- మీరు M.O. పంపునప్పుడు, మాకు ఉత్తరములు వ్రాయునప్పుడు, మీ అడ్రసులో మార్పు కలిగినప్పుడు మీ సత్యవాక్కు నంబరును మాకు తెలియజేయండి. ఇది అత్యవుసరం!!

రాజన్ ఎంక్వైర్ ప్రెస్. కాకినాడ.

# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

పోస్ట్ బాక్స్ - 80, కాకినాడ - 533 001

ఎడిటర్ : కె. సి. ఛోట్

మేనేజింగ్ ఎడిటర్ : జాషువా గూటం

సంచిక 8 | మార్చి 1985 | సంపుటి 5


# సంపాదకీయము

## మద్యపానము

### *(Strong Drink)*

మానవుడు సదలవాట్లకంటే దురలవాట్లను సులభంగా అలరచుకొంటాడు. చెడు సంగతులను చూచి వాటిని ఇట్టే అలవాటుసుకొంటాడు. మద్యపానం విషయంలో కూడ అంతే. నీరు, చల్లని నీయములు (soft drinks), కాఫీ, టీలను త్రాగి తృప్తినొందక నవుడు బీరు, మద్యము (wine), విస్కీ మొదలగు మత్తు పానీయములను సేవించడం మొదలుపెట్టాడు. వీటిని అతడు కొనుక్కొనే తిలో లేకపోతే కల్లు సారాయిల దగ్గరకు పోతాడు.

అప్పుడప్పుడు మాత్రమే సరదాకు కొంచెం త్రాగుతామని ప్పి కొందరు తమ దురలవాటునుగూర్చి నచ్చచెప్పడానికి ప్రయత్నిరు. అయితే బీరును అమ్మే రెస్టారెంటులో నీవు ఎప్పుడైనా వెళ్లితే, ల్లని పానీయం త్రాగేవారు సాధారణంగా ఒక్కటే త్రాగుతారు ని మత్తుపానీయం త్రాగేవారు ఒక్కదానితో ఆగిపోరు అని గమంచగలవు. వాళ్ళు ఒకదాని తరువాత ఇంకొకటి త్రాగి చివరకు మత్తు

లవుతారు. బాగా త్రాగినవాడు వాంతులు చేసుకోవచ్చు, తరువాత తలనొప్పి వగయిరాలతో బాధపడతాడు.

కొందరు తాము సాధించిన విజయంతో త్రాగుడు మొదలు పెడ్తారు. త్రాగడంవల్ల తమ విజయాన్ని లోకానికి తెలియజెప్పు చున్నామని వారనుకొంటారు. పార్టీ ఏదో జరిపించుకొని తమ మిత్రులకు మద్యపానీయాలు అందించాలని వారనుకొంటారు. వారు ధనవంతులు కాకపోయినా, మేము ఎందులోను తీసిపోలేదని చెప్పుకొనడానికి అట్లు చేస్తారు.

మత్తుపానీయములను గూర్చిన అడ్వర్టయిజుమెంటు లన్నిటిలోను మంచి దుస్తులు వేసుకొని, ధనవంతులు, మంచి స్థాయిలో యున్నవారు త్రాగుచున్నట్లు చూపిస్తారు. అయితే త్రాగుబోతులై దొంగలుగాను, వ్యభిచారులుగాను, నరహంతకులుగాను తయారైన వారినిగూర్చి వారేమి చూపించరు. అట్టివారు తమ జీవితాలను, కుటుంబాలను, యితరులను కూడ చివరకు నాశనం చేస్తారు.

మద్యపానం ఎల్లప్పుడు చెడు సంగతులతోను, చెడు స్థలాలతోను, చెడ్డమనుష్యులతోను ముడిపడి యున్నది. క్రైస్తవులమైన మనము అన్ని రకాలైన మద్యపానానికి వ్యతిరేకులం. బీరు, విస్కీ, బ్రాంది మొదలగు అన్ని రకాలైన మత్తుపానీయాలను మనము వ్యతిరేకిస్తాము. క్రైస్తవులనబడేవారిలో కొందరు ఈ పానీయాలను సేవిస్తారు, నిజమే. వారినిబట్టి క్రైస్తవులందరు త్రాగుతారని ఈ లోకం అనుకొంటాది. అయితే యిది నిజంకాదు. కొందరు చేసేదాన్నిబట్టి అందరు అలాగే యుంటారని అనుకోవడం పొరబాటు. నిజక్రైస్తవులు మత్తుపానీయాలను సేవించరు; చెడు అలవాట్లకు లోనైనవారు కారు. వారు తమ్మును తాము పరిశుద్ధముగా యుంచుకొనుటయందు నమ్మిక గలవారు.

మేము మద్యపానం విషయంలో ఎందుకు వ్యతిరేకులము!

దానికి అనేక కారణాలున్నాయి గాని ఇక్కడ కొన్నింటిని మాత్రమే చూచుకొందము :

మొదటిగా, దేవుని వాక్యం మనం త్రాగకూడదని చెప్పడం మాత్రమే గాక, త్రాగితే కలుగు పర్యవసానాన్ని గూర్చి కూడ అది మనలను హెచ్చరించుచున్నది. మద్యము సేవించుట మంచిది కాదని పౌలు చెప్పాడు (రోమా 14:21). త్రాగుబోతులు దేవుని రాజ్యానికి లేక క్రీస్తు సంఘానికి వారసులు కానేరరని కూడ అతడు చెప్పాడు (1 కొరింథీ 6:9, 10). మత్తత లేక త్రాగుబోతుదనం ఒక శరీర కార్యమని పేర్కొనబడింది. అట్టి వాటిని చేయువారు తమ పాపమునుగూర్చి మారుమనస్సు పొందేవరకు సంఘములో చేర్చబడలేరు (గలతీ 5:19-21). మనము 1 కొరింథీ 6:9, 10 ని, గలతీ 5:19-21 ని కలిపి చదివితే మద్యపానము చేయువారు, జారులు విగ్రహారాధకులు, వ్యభిచారులు, ఆడంగితనముగలవారు, పురుష సంయోగులు, దొంగలు, లోభులు, దూషకులు మొదలైనవారితో సమానమైన పట్టికలో చేర్చబడ్డారని గమనించగలము. స్వల్ప మోతాదులో త్రాగువారు త్రాగుబోతులుగా పరిగణించబడకూడదని కొందరనవచ్చును. వారెన్ని చెప్పినను సరే గాని, త్రాగుబోతులైనవారు మొదట స్వల్ప మోతాదులో, లేక బీరుతో ఆరంభించినవారే యని ఇట్టే మనం తెలిసికోగలము. ఒకడు తన జీవితములో మొదటిసారిగా మద్యాన్ని సేవిస్తే దానికి అలవాటుపడే ప్రమాదమున్నది. సిగరెట్టు త్రాగే అలవాటువలె ఒకడు ఒకసారి మొదలుపెడితే, అతడెంతమట్టుకు వెళ్తాడో మనకే తెలియదు.

మద్యపానాన్ని గూర్చి జ్ఞానియైన సొలొమోను అనేక సంగతులు చెప్పాడు. "ద్రాక్షారసము వెక్కిరింతల పాలుచేయును. మద్యము అల్లరి పుట్టించును" (సామె 20:1). "ఎవరికి శ్రమ? ఎవరికి దుఃఖము? ఎవరికి జగడములు? ఎవరికి చింత? ఎవరికి హేతువులేని గాయములు?

ఎవరికి మందదృష్టి? ద్రాక్షారసముతో ప్రొద్దుపుచ్చువారికే గదా (సామె 23:29, 30). ఈ మాటలు త్రాగేవాడిని వర్ణించుట లేదా!

సంఘములో పెద్దలుగా యుండతగినవారు మద్యపానీయు కాకూడదని పౌలు చెప్పాడు (1 తిమో 3:3, తీతు 1:7). సంఘనా కులే మద్యాన్ని, బీరును, అట్టి వాటిని ఏమీ సేవించకపోతే, మిగత వారెట్లు వాటిని సేవించగలరు?

రెండవదిగా, మత్తు పానీయములను త్రాగుట హానికర మద్యపానం చేసినప్పుడెల్లా మెదడులో కొన్ని కణములు నాశ చేయబడతాయని, నాశనం చేయబడిన కణములు తిరిగి ఉద్భవించ వైద్యులు చెబుతారు. అంటే మద్యపానం చేసినవారి మెద త్రాగేటప్పుడే గాకుండా, కొంతకాలం అయ్యేసరికి అది సరిగా చేయదని అర్థము. ఇంకో మాటలో అట్టివారు సరిగా ఆలోచించలే వారు విపులంగా మాటలాడలేరు. త్రాగుడు అలవాటు గుండెను, యమును, మిగతా అవయవములను నాశనం చేయును. అందువ భౌతికంగా ఈ యలవాటు చాల హానికరమైనది. త్రాగినవారు సా రణంగా బలప్రయోగానికి సిద్ధపడతారు. త్రాగిన డ్రైవర్ల వలన రో మీద అనేక ప్రమాదములు, మరణములు సంభవిస్తాయి. త్రాగుడు అలవాటుపడినవాడు దానికి పూర్తిగా బానిసైపోతాడు. దానినుం బయట పడాలంటే వారు చాల కాలముమట్టుకు ఆసుపత్రిలో యుం వలసివచ్చును. అప్పుడుకూడ అది అంత సులువైనపనికాదు. దీ యంతటిని బట్టి తమ జీవితాన్ని, యితరుల జీవితాన్ని గౌరవిం వారికి మద్యపానం పనికిరాదు.

మూడవదిగా, త్రాగువారు తమ శరీరాలను, మనసును అ పులో పెట్టుకోలేరు. వారి పరిస్థితులలో యున్నప్పుడు ఏమి జరుగు ఎవరేమి చెప్పగలరు? ఇక్కడ మనం కొన్ని ప్రశ్నలడుగవచ్చు ఒకడు ఈ పరిస్థితిలో యున్నప్పుడు అతనికి కలిగే లాభం యేమి

జ్ఞానయుక్తమైన నిర్ణయాలు గైకొనడానికి అది మంచి సమయమా? యిది ఇతరులకు మంచి మాదిరిని నెలకొల్పు చున్నదా? ఇట్టి వాటిని గూర్చి తీవ్రముగా ఆలోచిస్తే మద్యం త్రాగడం ఎంత బుద్ధిహీన తయో మనము తెలిసికోగలము.

మద్యం త్రాగువానికే గాక, ఇంకా యితరులైన అనేకులకు అది హాని కలుగజేయును. వివాహితుడైతే, తన భార్య పిల్లలు అత నితో కూడ బాధ ననుభవించాలి. అతడు ఈ అలవాటువలన తన ఉద్యోగాన్ని, ఆరోగ్యాన్ని, చివరకు తన ప్రాణాన్నే పోగొట్టుకొం టాడు. యిది కుటుంబములోయున్న వారందరికీ హానికరము.

అయిదవదిగా, మత్తుపానీయములు చాల ఖరీదైనవి. వాటిని కొనేవారు, తమకొరకు, భార్య పిల్లలకొరకు లేదా ఏదైనా మంచిపని కొరకు ఆ ధనాన్ని వినియోగిస్తే అది మంచిది. తమ ఆరోగ్యంకొరకు గాని యితరులకు సహాయం చేయడానికి గాని వారీడబ్బును వినియో గించక, తమ స్వార్థంకొరకు, సరదాకొరకు వినియోగిస్తారు.

చివరిగా, మత్తుపానీయాన్నిగూర్చి మనం చెప్పుకోదగ్గ మంచి విషయం యేమీలేదు. అది ఔషధరూపంలో వాడబడినయెడల రోగి యైన వానికి సహాయకారి కాగలదు. ఈ సందర్భములోనే పౌలు "నీ కడుపుజబ్బు నిమిత్తమును తరచుగా వచ్చు బలహీనతలకోసరమును ద్రాక్షారసము కొంచెముగా పుచ్చుకొనుమని" తిమోతికి వ్రాసాడు (1 తిమోతి 5:23).

నీవు మత్తుపానీయములను త్రాగుచున్నట్లతే, ఆ యలవాటును తక్షణమే విసర్జించాలి. అది అంత సులభమైనపని కాకపోవచ్చును. అయితే నీ క్షేమముకొరకు, నీ చుట్టుయున్నవారి క్షేమముకొరకు దాన్ని విసర్జించాలి. అన్నిటికంటె పైగా నీవు దాన్నిగూర్చి మారు మనస్సుపొందాలి. దేవునికి లోబడి పరలోకానికి వెళ్లాలి. నీ వెన్నడు త్రాగకపోతే దాన్ని ఎప్పుడు తయచేసి ముట్టవద్దు. త్రాగకపోతే కలిగే

సిగ్గుచేటేమీ లేదు. సరిగదా, దానినుండి దూరముగా యుండుటలో నీవు తెలివిగలవాడవే. దానితో ఎప్పుడు ప్రయోగం చేయవద్దు. నీవు తెలివిగలవాడవని, విజయవంతుడవని నిరూపించడానికి త్రాగనవసరము లేదు. సరిగదా మద్యాన్ని సేవించేటప్పుడు నీవు తెలివిగలిగి ప్రవర్తించుట లేదని గ్రహించుము. ఈ సంగతులనుగూర్చి దయచేసి నీవు తీవ్రముగా ఆలోచించి, ఏది మంచిదో దాన్నే చేయుటకు నిశ్చయించుకొనుము.

---

## పొగత్రాగే సోదరులకు ఒక మాట

### *(A word to smoking brethren)*

సోదరులారా (ఇది సోదరీలకు కూడా వర్తిస్తుంది), మీరు చుట్టనుగాని, సిగరెట్టునుగాని వెలిగించి పొగపీల్చే ప్రతిసారి దేవుని వ్యతిరేకముగా పాపము చేస్తున్నారని, మీ సొంత శరీరములకే ముప్పు వాటిల్లుచున్నదని, మీ అలవాటు అసహ్యకరమైనదని, అది యొకవేళ ఎవరికైనా చికాకు కల్గిస్తున్నదా అని ఆలోచించడం మానివేసారా! ఒకడు ఎందుకు పొగ త్రాగవలదో మరియు అతడు పొగ త్రాగుచున్నట్లయితే, అతడు తక్షణమే ఎందుకు మానివేయాలో తెల్పుటకు బైబిలునుండి కొన్ని కారణాలు చెప్పాలని నేను కాంక్షిస్తున్నాను.

### వైద్యశాస్త్రం చెప్పేది

పొగ త్రాగుటవలన కేన్సరు వస్తాదని వైద్యశాస్త్రము రుజువు చేసింది: "స్త్రీ పురుషులకు శ్వాసకోశ కేన్సరు రావటానికి ధూమపానమే ముఖ్యకారణం. ఊపిరితిత్తుల కేన్సరు వచ్చేవారిలో తొంభై శాతము మంది సిగరెట్లు త్రాగేవారే". పొగ త్రాగేవారు తమ ఆయుష్షును క్షీణింపజేసుకొంటున్నారని నిర్ధారింపబడింది. పొగ త్రాగే వారికి త్రాగనివారికి పోల్చిచూస్తే, పొగత్రాగేవారి మరణముల రేటు

61% ఎక్కువగా యున్నట్లు కనుగొనబడింది. విస్తారముగా ధూమపానము చేసేవాడు ప్రతి సిగరెట్టువలన 8.46 నిమిషముల ఆయుష్షును కోల్పోవుచున్నాడు. ఒకడు ఒక పెట్టె సిగరెట్లు కాలిస్తే, ఒక పెట్టె సిగరెట్లవలన అతని జీవితకాలము 11.5 గంటలు తగ్గిపోతాది. 25 సం॥లు వయస్సున్న యొకడు ఒక రోజుకు 1 నుండి 9 సిగరెట్లు కాలిస్తే అతని ఆయుష్షులో 4.5 సం॥లు తగ్గిపోతాది; అతడు గనుక రోజుకు 40 లేక అంతకన్నా ఎక్కువ కాలిస్తే అతని ఆయుష్షులో 8.5 సం॥లు తగ్గిపోతుంది. 55 సం॥లు వయస్సున్న వ్యక్తి రోజుకి 1 నుండి 9 సిగరెట్లు కాలిస్తే అతడు 3.5 సం॥లు ఆయుష్షును కోల్పోతాడు; అతడు ఒక రోజుకి 40 లేక అంతకంటె ఎక్కువ సిగరెట్లు కాలిస్తే, జీవితకాలము 5.2 సం॥లు తగ్గిపోతాది.

## బైబిలు చెప్పేది

దీన్నిగూర్చి బైబిలేమి చెప్పుచున్నది? "మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీ రెరుగరా? మీరు మీ సొత్తుకారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి" (1 కొరింథీ 6:19, 20). దేవునికి సేవ చేయువలసిన సంవత్సరములు ధూమపానమువలన ఎలాగు గతించిపోవుచున్నవో ఆలోచించండి!

క్రైస్తవులయొక్క ప్రభావము యితరులపై యుంటాది గనుక వారు పొగ త్రాగవలదు. "మీరు లోకమునకు ఉప్పయి యున్నారు. ఉప్పు నిస్సారమైతే అది దేనివలన సారము పొందును? అది బయట పారవేయబడి మనుష్యులచేత త్రొక్కబడుటకే గాని మరి దేనికిని పనికిరాదు. మీరు లోకమునకు వెలుగై యున్నారు; కొండమీదనుండు పట్టణము మరుగై యుండనేరదు. మనుష్యులు దీపము వెలిగించి కుంచము క్రింద పెట్టరు గాని అది యింటనుండువారి కందరికి వెలుగిచ్చుటకై దీపస్తంభముమీదనే పెట్టుదురు. మనుష్యులు మీ సత్క్రి

యులను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి" (మత్తయి 5:14-16). మీ పిల్లలపై మీరు ఎటువంటి ప్రభావమును కల్గియున్నారు? పొగ త్రాగే మీ అసహ్యపు అలవాటును వారు నేర్చుకోవాలని మీరు కోరుచున్నారా? (మత్తయి 18:6) మీకు బైబిలు బోధించేవారు పొగ త్రాగేవారైతే వారినిగూర్చి మీరేమనుకొనుచున్నారు? సువార్తికుడు మీతో పాటు కూర్చొని ధూమపానము చేయాలని మీరు కోరుకొంటారా? నేడు యేసుక్రీస్తు యిక్కడ యుంటే, మీ వలె ఆయన పొగత్రాగేవాడా?

పౌలు యిట్లు వ్రాసాడు: "ఈలాగున క్రీస్తు సేవకులమనియు, దేవుని మర్మముల విషయములో గృహ నిర్వాహకులమనియు ప్రతి మనుష్యుడు మమ్మును భావింపవలెను. మరియు గృహనిర్వాహకులలో ప్రతివాడును నమ్మకమైనవాడై యుండుట అవశ్యము" (1 కొరింథీ 4:1,2). మన జీవితము, ఆరోగ్య విషయములో మాత్రమే గాక మన ధనము విషయములోకూడ మనము మంచి గృహనిర్వాహకులమై యుండాలి. ప్రతి సంవత్సరము లక్షలాది రూపాయలను నిష్ప్రయోజనమైన ధూమపాన అలవాటుపై దుబారా చేయుటకుబదులు అనేకమైన మంచి పనులు చేపట్టవచ్చును. ప్రభువుయందును ఆయన కార్యములయందును ఆసక్తి లేనివారి ధనమును జీవితాన్ని వృధాచేసికొననివ్వండి.

## పొగాకు బానిసలు

పొగత్రాగు వారిలో పెక్కుమంది నిజముగా పొగాకు బానిసలే. కొందరు బైబిలు తరగతులు, ఆరాధన సమయములలో బయటకు వెళ్ళి పొగత్రాగకపోతేనేగాని యుండలేరు! సిగ్గు! సిగ్గు! మరి కొందరు లోపలికివచ్చే చివరి క్షణంవరకు పొగ త్రాగుతూ వేచి యుంటారు లేక ఆరాధన ముగియగానే బయటకువెళ్ళి సిగరెట్లు కాల్చ

గోడానికి కంగారు పడుచుంటారు. "పాపము చేసే ప్రతివాడు పాపానికి దాసుడు" (యోహాను 8:34). పొగత్రాగే సోదరులు సిగరెట్లకు అంకితమైనంతగా ప్రభువుకు అంకితమైతే ప్రభువు యొక్క సంఘము ఆధ్యాత్మికంగాను, సంఖ్యలోను అత్యధికముగా అభివృద్ధి జెందుతూ యుంటాది.

మేలుకొరకై సిగరెట్లను విసర్జించుటకు "బంగారు సూత్రము" మరియొక కారణము: "మనుష్యులు మీకేలాగు చేయవలెనని మీరు కోరుదురో అలాగు మీరును వారికి చేయుడి" (లూకా 6:31). పొగ త్రాగని పలువురికి సిగరెట్టు లేక చుట్టపొగ వాసన అభ్యంతరంగా యుంటాది. పొగత్రాగేవారు అనేకసార్లు మూర్ఖంగాను, పెడసరముగాను ప్రవర్తిస్తుంటారు. ఇతరులు పొగ త్రాగినప్పుడు ఆ పొగను పీలిస్తే, పొగ త్రాగనివారికి కూడా కేన్సరువచ్చే అవకాశమున్నట్లు పరిశోధనలలో వెల్లడైంది. పొగ త్రాగేవాడు చనిపోయి నాలుగు దినములైన లాజరునుగూర్చి చెప్పబడినట్లు "అతడు వాసనకొట్టును" (యోహాను 11:39). పొగత్రాగేవారు తమకుతాము ఈ కంపును గ్రహించలేరు. ఎందుకంటే, వారి ఘ్రాణేంద్రియము మొద్దుబారి పోయి యుంటాది.

—బెన్ విక్.

---

## రక్షణార్థమైన దీర్ఘ శాంతము

మానవజీవితంలో ఎన్ని సంవత్సరాలు గడిచినా, వారు తమ పాపపు జీవితాన్నిగూర్చి చింతించుటలేదు. అట్టివారు ఈ లోకా న్నంతటినీ సంపాదించుకొనినను ప్రయోజనం శూన్యమని ప్రభువు చెప్పాడు (మత్తయి 16:26). పాపులు అలాగే చనిపోవాలని, నిత్య శిక్షకు పాత్రులు కావాలని దేవుడు కోరుటలేదు గాని వారు మారు మనస్సు నొంది బ్రతుకుటయే నాకిష్టమని ఆయన సెలవిచ్చాడు

(యెహెజ్కే 18:23). ఎవడును నశింపవలెనని యిచ్ఛయింపక అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు దేవుడు ఇంకను దీర్ఘ శాంతము చూపుచున్నాడు (2 పేతురు 3:9). ఆయన ఇప్పుడైతే అంతటను, అందరును మారుమనస్సు పొందాలని మానవులకు ఆజ్ఞాపించుచున్నాడు (అపొ.కా. 17:30). ఒక పాపి మారుమనస్సు పొందితే పరలోకమందు కలిగే సంతోషం ఎక్కువ (లూకా 15:7). మారుమనస్సు పొందునట్లు పాప మానవాళికి దేవుడిచ్చిన కొన్ని అవకాశములను గమనించుదాం.

నోవహు దినాల్లో భూలోకమంతా పాపంతో నిండియున్నందున దేవుడు హృదయములో నొచ్చుకొని మానవులను చేసినందుకు సంతాపపడ్డాడు. నోవహు కుటుంబముతప్ప సమస్తజనులు దేవుని ఉగ్రతకు పాత్రులైరి. అయినను దేవుడు వారియెడల అత్యున్నతమైన ప్రేమను చూపాడు. నీతిని ప్రకటించడానికి నోవహును పంపాడు (2 పేతురు 2:5). చెరలోనున్న వారికి దేవుడు ఆత్మరూపముగనే వెళ్ళి సువార్తను ప్రకటించాడు (1 పేతురు 3:19-20). తరువాత, వారికి ఆయన సమ యాన్ని అనుగ్రహించాడు. దేవుడు ఇంకను దీర్ఘ శాంతము చూపాడు (1 పేతురు 3:19). ఇవన్నియు మనుష్యులు మారుమనస్సు పొందుటకు అవకాశము లేదా. అందుకే మారుమనస్సు పొందనియెడల మీరందరూ అలాగే నశింతురని ప్రభువు చెప్పాడు (లూకా 13:3-5). నోవహు దినాల్లో అలాగే జరిగింది.

పాతనిబంధన కాలంలో విగ్రహారాధికురాలును వ్యభిచారిణియు దైవజనులను చంపిన యెజెబెలునుగూర్చి మనం ఎరుగుదుము. అయితే యెజెబెలు విషయంలో దానికి, దానితో వ్యభిచరించిన వారికి మారుమనస్సు పొందుటకు దేవుడు సమయాన్ని యిచ్చాడు! గాని యెజెబెలు జారత్వాన్ని విడిచిపెట్టడానికి, మారుమనస్సు పొందడానికి యిష్టపడ లేదు. అందువలన బహు శ్రమలుపాలు చేసి వారిని చంపినట్లు లేఖనాల్లో చూడగలము (ప్రక 2:20-22; 2 రాజులు 9 అధ్యా). ఎంతఘోర

పాపులైనను వారు మారుమనస్సు పొందునట్లు దేవుడు సువార్తికులను, లేక దైవజనులను పంపుచు వర్తమానమును అందించాడు. సమయాన్నిచ్చాడు, దీర్ఘ శాంతము చూపాడు.

ఐగుప్తురాజైన ఫరో ఇశ్రాయేలీయులను విడుదల చేయునట్లు అతని యెదుట మోషే అహరోనుల ద్వారా అనేక అద్భుతాలను దేవుడు చేసాడు. ఫరో మారుమనస్సు పొందుటకు అవకాశములను పరిస్థితులను కల్పించినను, దేవుని బాహుబలమును కన్నులారా గుర్తించినను అతడు మారుమనస్సు పొందక తన హృదయాన్ని కఠినపరచుకొన్నాడు. చివరకు ఘోరంగా ఓడిపోయాడు. దేవుని దీర్ఘశాంతము రక్షణార్థమైనది. ఆయన ఏమియు తెలియనివారియెడల త్రోవ తప్పిన వారియెడల తాలిమి చూపగలవాడై యున్నాడు (హెబ్రీ 5:2).

నీనెవె పట్టణస్థుల దోషము యెహోవా దృష్టికి ఘోరమాయెను గదా. అయితే దేవుడు వెంటనే తన ఉగ్రతద్వారా నాశన మొనర్చెనా ? కాదు - యోనాను పంపెను, వర్తమానము పంపెను, 40 దినాల సమయాన్నిచ్చెను. అయితే రాజు మొదలుకొని అల్పులేమి ఘనులేమి అందరు మారుమనస్సు పొంది దేవుని తట్టు తిరిగినందున దీర్ఘశాంతుడైన దేవుడు నీనెవెవారిని రక్షించాడు (యోనా 3:1-10). ఆయన దీర్ఘశాంతము రక్షణార్థమైనది.

దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నదని యెరుగక ఆయన అనుగ్రహైశ్వర్యమును సహనమును దీర్ఘశాంతమును తృణీకరించుదువా ! నీ కాఠిన్యమును మార్పు పొందని నీ హృదయమును అనుసరించి ఉగ్రత దినమందు న్యాయ తీర్పు జరుగు దినమందు నీకు నీవే ఉగ్రతను సమకూర్చుకొనుచున్నావు (రోమా 2:4-6). దేవుడు ప్రతివానికి వానివాని క్రియలచొప్పున ప్రతిఫలమిచ్చును (2 కొరింథీ 5:10).

—G. ప్రకాశం, మద్రాసు-12.

విశ్వాస వీరులు - 10

# ఎర్ర సముద్రము దాటుట
## *(Crossing the Red Sea)*

గత కొద్ది మాసములుగా సత్యవాక్కులో, హెబ్రీ పత్రిక 11వ అధ్యాయములో వ్రాయబడిన విశ్వాస వీరులను గూర్చి తెలుసుకొనుచూ యున్నాము. ఆత్మీయ పాఠముల నెన్నో ఈ వ్యాసముల ద్వారా నేర్చుకొనుచున్నామని అనేకులు తెలియజేయుచున్నందుకు చాల సంతోషము.

"విశ్వాసమును బట్టి వారు పొడినేలమీద నడిచినట్లు ఎర్రసముద్రములో బడి నడిచిపోయిరి. ఐగుప్తీయులు ఆలాగు చేయజూచి మునిగిపోయిరి" (హెబ్రీ 11:29). ఇక్కడ చెప్పబడిన ప్రజలు ఇశ్రాయేలీయులు. వారు ఐగుప్తు దేశమును విడచి వెళ్ళిపోయినప్పుడు ఎర్రసముద్రమును దాటినప్పుడు జరిగిన సందర్భము యిది.

ఇక్కడ చెప్పబడిన సంఘటనలు నిర్గమకాండము 13, 14 అధ్యాయములలో వివరముగా తెలియజేయబడినవి. ఈ సంఘటననుండి మనం అనేక పాఠములు నేర్చుకోగలము గాని ఇప్పుడు రెండు సంగతులను తెలిసికొందము.

1. దేవుడెల్లప్పుడు ఒక మార్గాన్ని కనుబరుస్తాడు. ఫరో నుండి ఇశ్రాయేలీయులు విడుదల సంపాదించినప్పుడు ఈ గొప్ప నిర్గమం (exodus) ఆరంభమయ్యింది. బానిసత్వపు జీవితాన్ని చివరకు విడిచిపెట్ట గలిగినందుకు ప్రజలు ఎంత సంతోషంగా యుందురో ఆలోచించుము. గాని వారి సంతోషం త్వరలోనే అంతమయ్యింది! "యెహోవా ఐగుప్తు రాజైన ఫరో హృదయమును కఠినపరపగా అతడు ఇశ్రాయేలీయులను తరిమెను" (నిర్గమ 14:8).

ఐగుప్తీయులు రథములమీదను, గుర్రములమీదను బహు వేగముగా వచ్చి నెమ్మదిగా ముందుకు సాగిపోవుచున్న జనసమూహమును

కలసికొన్నారు. ఫరో రథములు, గుర్రపురౌతులు సమీపించుచుండగా ఇశ్రాయేలీయులు కన్నులెత్తి ఐగుప్తీయులు తమ వెనుక వచ్చుట చూచి భయాక్రాంతులయ్యారు. ఇక చావు తప్పదు; తప్పించుకొనే మార్గమేదీ లేదని వారు తలంచారు. "అంతట వారు మోషేతో-ఐగుప్తులో సమాధులు లేవని యీ యరణ్యములో చచ్చుటకు మమ్మును రప్పించితివా!" యని చెప్పారు (నిర్గమ 14:11).

ఈనాడు మన మేలాగో, ఆనాడు వారు అలాగే. ఏమాత్రం కొంచెం శ్రమ కలుగబోవుచున్నదంటే, కొందరు లేనిపోని అలజడి లేవదీస్తారు - నిరాశవలన. మనమనుకొన్న రీతిగా పనులు జరుగకపోతే రుసరుసలాడిపోతాం. ఎక్కువసార్లు కీడే జరుగుతాదని తలస్తాం. ఇశ్రాయేలీయులవలె మనముకూడ పెద్దంతదూరం చూడలేం. తరచు మనలో కావలసిన దూరదృష్టి లోపిస్తాది.

అయితే, మరల ఇశ్రాయేలీయుల దగ్గరకు వద్దాం. దుస్సాధ్యమైన పరిస్థితిలో చిక్కుకొని పోయామని వారనుకొన్నారు. గాని ఒక ముఖ్యమైన సంగతిని వారు మరచారు. దేవుడు వారి పక్షమున నున్నాడు!! "దేవునికి సమస్తమును సాధ్యమే" (మత్తయి 19:26). దేవుడు ఎర్రసముద్రమును అద్భుతరీతిగా రెండు పాయలుగా చీల్చి, దాని మధ్యన ఆరిన నేలను ఏర్పాటు చేసాడు.

**2. మనకర్తవ్యమును మనం జరిగించాలి:** మనం నేర్చుకోవలసిన రెండవపాఠం యేమంటే, దేవుడు ఒక మార్గాన్ని చూపించినా ఆయన యిచ్చిన షరతులనుబట్టి మనం చేయవలసినది చేయాలి. మన కర్తవ్యాన్ని నిర్వర్తించాలి. ఎర్రసముద్రాన్ని దాటడం చాల ప్రమాదకరమని ఇశ్రాయేలీయులు నిశ్చయించుకొనియుంటే...! ఎర్రసముద్రముగుండా ప్రయాణించేకన్నా వేరొక మార్గముకొరకు మేమంతా కలసి ఆలోచించుకొంటామని వారనుకొనియుంటే...! అట్లు చేసియుంటే వారు తప్పక చచ్చియుందురు, లేదా మరల పట్టుబడిపోయియుందురు.

అదే సంగతి నేడు మనయెడల కూడ సత్యమే. మనమున్న క్లిష్టపరిస్థితిలోనుండి దేవుడోక మార్గాన్ని చూపిస్తాడు. అయితే దాని లోనుండి బయట పడడానికి, అంతా ఆయనే కాక మనభాగం మనం కూడా నిర్వర్తించాలి.

—డేవిడ్ జాన్సన్.

---

## క్రీసును గూర్చి నీ అభిప్రాయ మేమి ?

### *(What think ye of Christ ?)*

మనమేమి యోచిస్తామో, ఎట్లు ఆలోచిస్తామో అనే విషయాలు మిక్కిలి ప్రాముఖ్యమైనవి. "అట్టివాడు తన ఆంతర్యములో ఆలోచించుకొంటాడు..." (సామె 23:7). ఇతరులు క్రీస్తునుగూర్చి ఏమని తలస్తున్నారో వారి క్రియలద్వారా మనము గుర్తింపగలం.

అనేకులు తమ అవిశ్వాసాన్నిబట్టి క్రీస్తునుగూర్చి ఏమనుకొంటున్నారో తెలియజేస్తారు. యేసును విశ్వసించే విషయములో అంధులుగను బధిరులుగాను ప్రవర్తించే వారినిగూర్చి యెషయా ప్రవచించాడు. యేసుక్రీస్తు ఇహలోకసంబంధమైన రాజ్యాన్ని స్థాపిస్తాడనే ఉద్దేశాన్ని యూదులు తమ మనస్సులలోనుండి తీసివేసికొనలేక పోయారని యోహాను 12:34-41లో చదువగలం. వారు క్రీస్తును నమ్మలేదు. ఎందుకంటే ఆయన ఎట్లు చనిపోతాడో వారు గ్రహింపలేదు. గాని ఆయన చట్టము నిరంతరము నిలిచేయుంటాది. సత్యమంటే ఏమిటో నిజముగా మనము గ్రహింపలేము గనుక నమ్మలేము అని నేడు అనేకులు అంటున్నారు. అయితే యేసు యిట్లు వల్కాడు: "మీరు సత్యాన్ని గ్రహిస్తారు; సత్యం మిమ్మును స్వతంత్రులనుగా చేస్తుంది" (యోహాను 8:32). గాని సత్యమంటే యేమిటి? క్రీస్తు యిట్లన్నాడు: "నీ వాక్యమందు వారిని ప్రతిష్టించు; నీ వాక్యమే సత్యం" (యోహాను 17:17).

ఇతరులకు భయపడుట ద్వారా పలువురు క్రీస్తునిగూర్చి ఏమనుకొనుచున్నారో తెలుస్తుంది. యోహాను 12:42-50లో సమాజములో నుండి వెలి వేయబడుదుమేమో యని భయపడి అనేకులు క్రీస్తును ఒప్పుకోలేదు. గాని క్రీస్తు యిట్లనుచున్నాడు:...మనుష్యులముందు నన్ను ఎవడు ఎరుగనంటాడో వానిని...నా తండ్రి ముందు నేనును ఎరుగనంటాను" (మత్తయి 10:33). కుటుంబ బాధ్యతలనుబట్టి నేడు కొందరు క్రీస్తును విశ్వసింపలేకపోవుచున్నారు. ఆ విషయమై క్రీస్తు ఏమి చెబుతున్నాడో మత్తయి 10:34-38 ను చదువండి.

మరికొందరు తమ ఇహసంబంధమైన ఆస్తులను బట్టి క్రీస్తును గూర్చి వారు ఏమనుకొంటున్నారో తెలియజేస్తుంటారు. మత్తయి 19:16-22 లో రికార్డు చేయబడిన ధనికుడైన యువకుని గూర్చి గమనించండి. నైతికముగా సద్వర్తనులైనను పలువురు నశిస్తారు. ఎందుకంటే వారు క్రీస్తుకంటె ఎక్కువగా ఐహికసంబంధమైనవాటిని గూర్చి ఆలోచిస్తారు (మత్తయి 6:19-21).

ఎట్లైనా, క్రీస్తు దేవుని కుమారుడైనందువలన ఆయన్ని అంగీకరించుట గొప్పవిషయం కాదా! మనుష్యుల యెదుట క్రీస్తును ఒప్పుకొనుటకు యిష్టపడినందువలన పేతురు సత్యాన్ని అంగీకరించాడు (మత్తయి 16:13-18). పేతురు పరిపూర్ణుడు కాకపోయినా, క్రీస్తు నిమిత్తమై మరణించడానికి సమ్మతించాడు. ఇలాంటివారు తమ విశ్వాసాన్ని క్రియాపూర్వకముగా కనబరచుటవలన వారు క్రీస్తును గూర్చి ఏమనుకొనుచున్నారో తెలుస్తున్నది.

ఆత్మ ప్రేరితమైన దైవవాక్యాన్ని స్వీకరించి దాని బోధలకు లోబడుటకు ఇష్టపడుచున్నావా? (యోహాను 14:15). క్రీస్తుకు మొదటి స్థానాన్ని, పరులకు ద్వితీయ స్థానాన్ని, నీకు చివరి స్థానాన్ని ఇవ్వడానికి సమ్మతిస్తున్నావా? (మత్తయి 6:33). ఈ లోకసంబంధమైన వాటికంటె క్రీస్తు కార్యమునకు ప్రాధాన్యత నివ్వటానికి యిష్ట

పడుచున్నావా ? (కొలస్స 3:2). నీవు జీవించే జీవితంద్వారా క్రీస్తును దేవుని కుమారునిగా ఒప్పుకొనుటకు ఇష్టపడుచున్నావా ? (మత్తయి 10:32). నీవు క్రీస్తునుగూర్చి ఏమనుకొంటున్నావు ?

—టిమ్ ఫహూవ

---

బైబిలుగ్రంథం - దేవుని వాక్యం-7

## బైబిలు - విజ్ఞాన శాస్త్రము

## *(The Bible and Science)*

### విజ్ఞాన శాస్త్రము — యోబు

అబ్రహాము కాలమునకు దగ్గరగా గోత్రకర్తయగు యోబు నివసించినట్లు సాధారణముగా మనము తలంచెదము. అట్టి గొప్ప గోత్రకర్త పుడమియందున్నప్పటికి ఇంకను మానవ దిఙ్మండలముపై విజ్ఞానశాస్త్ర ప్రభావ ముదయించనేలేదు. ఆనాటి ప్రజలు భూమ్యోత్పత్తిని గూర్చి వారి స్వంత సిద్ధాంతములను కలిగి యున్నారనునది నిజమే.

అయితే ఆనాటి హాస్యజనకమైన సిద్ధాంతములను లెక్కజేయక గోత్రకర్తయగు యోబు తన కలమును చేబూని ఆనాటి మానవజ్ఞానమును లక్ష్యపెట్టక నేటి శాస్త్రజ్ఞులు ఒకదాని తరువాత నొకటి కనుగొనుచున్న అనేక వైజ్ఞానిక సత్యములను తన ఉపగ్రంథమునందానాడే లిఖించి యుండెను.

అతడు చెప్పిన గొప్ప వైజ్ఞానిక సత్య వలుకొకటి యోబు 26:7 లో వ్రాయబడి యున్నది. "శూన్య మండలముపైని ఉత్తర దిక్కున నున్న ఆకాశ విశాలమును ఆయన పరచెను" అని అతడు చెప్పెను.

ఖగోళశాస్త్రము (Astronomy) నందు మానవులు నేడు

మిక్కిలి ప్రయోగమించి యున్నారు. దూరదర్శిని (Telescope) సహాయమువలన అది సాధ్యమయ్యెను. కొంత కాలమువరకును మానవులు నక్షత్రముల సంఖ్య అయిదు వేలని తలంచిరి. కాని దూరదర్శిని సహాయమువలన నక్షత్రముల సంఖ్య లెక్కింపతరము కాదని మానవులు నేడు తెలిసికొని యున్నారు. దీనిబట్టి క్రీస్తుపూర్వము 1500 సంవత్సరముల క్రితము నక్షత్రముల సంఖ్య లెక్కింపతరము కాదని మోషే వ్రాసిన సంగతి జ్ఞప్తికి వచ్చుచున్నది (ఆది 15 : 5). ఇంతకన్నను మిక్కిలి ఆశ్చర్యకరమైన ఖగోళ పరిశోధన మరియొకటి యున్నది. అదేమన అతి మిక్కిలి శక్తివంతమైన ఖగోళ దూరదర్శినిని వారు తూర్పు, పశ్చిమ, దక్షిణ దిశలకు మళ్ళించి చూచినపుడు శాస్త్రజ్ఞులు క్రొత్త గ్రహములను, నక్షత్రములను చూడగల్గిరి. కాని వారు దానిని ఉత్తర దిక్కునకు మళ్ళించినపుడు ఏమియును చూడలేకపోయిరి. వట్టి శూన్యమును మాత్రము వారు కనుగొనిరి. విజ్ఞానశాస్త్రము దీనిని నేటివలనే తెలిసికొనినది. అయినను క్రీ॥పూ॥ 2,000 సంవత్సరముల క్రితమే "ఆయన ఉత్తర దిక్కుననున్న ఆకాశ విశాలమును పరచెను" అని యోబు చెప్పియున్నాడు.

యోబు చెప్పిన పై వాక్యములో రెండవ భాగముకూడ ఆనాటి అజ్ఞానమునుబట్టి చూస్తే, బహు గంభీరమును, ఆశ్చర్యకరమునై యున్నది. భూమి దేనిపై నాధారపడి యున్నదో ఎరుగక మానవులు కొన్ని శతాబ్దములపాటు అనేక వికార సిద్ధాంతములను అంగీకరించిరి. అట్లాస్ అను నతడు తన భుజస్కంధములపై భూమిని మోయుచున్నట్లు పౌరాణిక గ్రీసు దేశస్థులు నమ్మిరి. భూమి చతురస్రాకారముగ నున్నదనియు, అది నాలుగు మూలలందు నాలుగు స్తంభములపైనను, మధ్యనున్న ఒక స్తంభముపైనను ఆధారపడి యున్నదని హిందువులు తలంచిరి. క్రీ॥శ॥ 15వ శతాబ్దమునందు కొలంబస్ అను నతడు భూమి గుండ్రముగా నున్నదని చెప్పినపుడు అతనిని మొదట హేళన చేసిరి.

అయితే అతడును అతని తరువాత మెజెల్లన్ (Magellan) అను నతడును సముద్రయానము జరిపి, అమెరికాను కనుగొని భూమిని చుట్టి వచ్చిరి. ఆ తరువాతనే భూమి శూన్యములో వ్రేలాడుచున్న ఒక గోళమని మానవులు భావించిరి. కాని కొలంబస్ అమెరికాను కనుగొనక 3,500 సం॥ల క్రితమే యోబు తన కలముతో "శూన్యముపైని ఆయన భూమిని వ్రేలాడ చేసెను" అని వ్రాసియున్నాడు. దేవుడతనికి తెలియజేయకుంటే యోబు దాని నెట్లెరుగును!

యోబు 38:7 లో "ఉదయ నక్షత్రములు ఏకముగా కూడి పాడినపుడు" అని వ్రాయబడియున్న సంగతి మానవులకు కొన్ని వందల సంవత్సరములవరకు గొప్ప మర్మమువలె యుండెను. అయితే వెలుగుకు ధ్వనిని పుట్టించు గొప్పగుణము కూడ యున్నదని ఆధునిక శాస్త్రజ్ఞులు నిరూపించిరి. వెలుగు (Light) ధ్వని (Sound) అనునవి ఒకదానికొకటి మిక్కిలి సంబంధము గలవి. సరియైన పరికరముండిన యెడల వెలుగును ధ్వనిగా మార్చవచ్చును. ఈ సూత్రమే మాట్లాడు చలనచిత్రములలో నిరూపింపబడినది. ఫిల్ముననొక ప్రక్క వంకరలుగా నున్న గీత యొకటి యుండును. దానిని "ధ్వనిజాడ" (Sound Track) అని యందురు. ఈ ధ్వని జాడగుండా పోయిన కాంతికిరణములు ఫోటో ఎలక్ట్రిక్ సెల్ అను పరికరమువలన తెరమీద కనబడు బొమ్మల స్వరములుగా మార్చబడును. అదేవిధముగా నక్షత్ర సృష్టి జరిగిన అనంతరము, వాని కాంతికిరణములనుండి బయల్వెడలిన ధ్వనిని సరియైన పరికరము నుపయోగించి వినగల్గుదుమేమో!

"మెరుపులు బయలు వెళ్ళి - చిత్తము ఉన్నామని నీతో చెప్పునట్లు నీవు వాటిని బయటకు రప్పించగలవా" అని దేవుడు యోబును ప్రశ్నించెను (యోబు 38:35). ఆ కాలమందు మెరుపులను ఒడిసిపట్టుకొనుట సాధ్యము అని ఎవడును ఎంచనందున ఈసంగతి కూడ యోబుకు గొప్ప మర్మమే. అయితే ఈనాడు మెరుపులను

మానవుడు గుమికూడ్చి దానిని తన చెప్పుచేతలలో నుంచుకొని యున్నాడు. మెరుపులు విద్యుచ్ఛక్తియే! ఒక్క మీటను నొక్కినంత మాత్రముననే తమ ఇండ్లలోను, పెద్దపెద్ద పట్టణములలోను దీపములు వెలుగగల్గునట్లును, అనేక రకముల యంత్రములు నడువగల్గునట్లును మానవులు సాధించియున్నారు. వీటన్నిటికంటె ముఖ్యమైనది – ఒక నంబరు చెప్పిన కొద్ది క్షణములలోనే కొన్ని వేల మైళ్ళ దూరములో నున్నవారితో టెలిఫోను సహాయమున మాట్లాడగల్గుటయే యన వచ్చును. ఈ సంభాషణలన్నింటిని మెరుపులే ఇన్నివేల మైళ్లు కూడ కొనిపోవుచున్నవి.

"నీవు హిమముయొక్క నిధులలోనికి జొచ్చితివా" అని యోబును దేవుడు మరల ప్రశ్నించెను (యోబు 38:22). హిమములో నిధులున్నవని యోబుకుమాత్ర మేలాగున తెలిసియుండును? అంతేకాదు. కెనడా దేశపు వ్యవసాయ శాఖకుచెందిన డాక్టర్ ఫ్రాంక్ టిమట్ అను నతడు హిమము వాతావరణములోని కొన్ని రసాయనికములను పోగు చేసి ఎరువులనుగా తయారు చేయగలదని చెప్పువరకును ఆ సంగతి ఎవరికిని తెలియబడలేదు.

ఇట్టి ఆశ్చర్యకరమైన సంగతుల నింకను తెలిసికొనుటకు యోబు గ్రంథము 38వ అధ్యాయమును చదవండి. ఇప్పుడిప్పుడే మానవుడు తెలుసుకొనుచున్న వైజ్ఞానిక సత్యములను యోబు తన గ్రంథమందు ఎప్పుడో వ్రాసియుంచెను. అతడు తప్పక పరిశుద్ధాత్మ ప్రభావమువలననే అట్లు వ్రాసెనని తలంచుట ఎంతయో శ్రేష్ఠమైన సంగతి.

## విజ్ఞాన శాస్త్రము—పౌలు

అపొస్తలుడైన పౌలు జీవించిన కాలమందు రోమా సామ్రాజ్యపు ప్రతిపత్తి గరిష్ట ప్రమాణమునకు చేరెను. అయినను విజ్ఞాన శాస్త్రమును గూర్చి నాడు ఇసుమంతయును తెలియదు. కాని పౌలు

అరెయొపగు మధ్యను నిలిచి ఏథెన్సు నగర వేదాంతుల కిట్లు చెప్పెను. "యావద్భూమిమీద కాపురముండుటకు ఆయన (దేవుడు) ఒకని (రక్తము) నుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించెను" (అపొ. 17:26).

మానవశరీర జ్ఞానార్థమై విజ్ఞానశాస్త్ర మనేక పరిశోధనలను గావించుటయే గాక అనేక సంగతులను గ్రహించినది. వివిధ జాతుల రక్త విభజనను జరుపుటయనునది ఆశ్చర్యకరమైన సంగతి. మానవ రక్తమును పరిశీలించి అది నల్ల జాతీయునిదో లేక శ్వేత జాతీయునిదో శాస్త్రజ్ఞులు చెప్పలేక పోవుచున్నారు. అది మనుష్య రక్తము మాత్రమే! అపొ. పౌలు మానవ రక్త విభజనను జరిపి పై వాక్యమును పలికెననుట వెర్రితనము కాగలదు. 1900 సంవత్సరముల క్రితమే అతడు "ఆయన ఒకని (రక్తము) నుండి ప్రతిజాతి మనుష్యులను సృష్టించె నని" చెప్పెను. దాని నతడు పరిశుద్ధాత్మావేశమువలన పలికెనే గాని తన స్వజ్ఞానముచే పలుక లేదనుట ఎంతయో సమంజసము.

## దావీదు – సముద్ర మార్గములు

పురాతన కాలమందు దావీదు మహారాజు దేవుని ఇట్లు కీర్తించెను - "నీ చేతిపనులమీద వానికి (మానవునికి) అధికారము నిచ్చినావు; గొర్రెల నన్నిటిని, ఎడ్ల నన్నిటిని, అడవి మృగములను, ఆకాశ పక్షులను, సముద్ర మత్స్యములను, సముద్ర మార్గములలో సంచరించు వాటి నన్నిటిని వాని పాదములక్రింద నీవు ఉంచియున్నావు" (కీర్తన 8:6-8). మేత్యూ ఫాన్ టేన్ మూరీకు ముందు సాగరగర్భమునుగూర్చి ఏమియు మానవులకు తెలియదు. సముద్రవివరణ మార్గము లానాడు లేవు. అతడొక సారి వ్యాధిగ్రస్తుడై యున్నపుడు తన కుమారు డతనికి కీర్తనల గ్రంథము 8వ అధ్యాయమును చదివి విన్పించుచుండెను. తన కుమారుడు సముద్రమార్గములను గూర్చి చదివినప్పుడత డిట్లనెను. "సముద్రములో మార్గములున్నవని దేవుని వాక్యము చెప్పుచున్నట్ల

యితే అవి తప్పుక యున్నవి. గనుక నేను వాటిని కనుగొందును". అతడట్లు చెప్పినకొద్ది సంవత్సరములలోనే ఈ నాడు అనుసరింపబడుచున్న ముఖ్య నావికా మార్గములను అతడు కనుగొనెను. దేవుడు చెప్పనిదే సముద్రమార్గములను గూర్చి దావీదు ఎట్లెరుగును?

## భూమియొక్క వర్తులాకారము

చాలా కాలమువరకును భూస్వరూపమునుగూర్చి అనేక సిద్ధాంతము లుండెడివి. భూమి బల్లపరుపుగా ఉండెనని సాధారణముగా అందరును విశ్వసించిరి. మెజెల్లన్ (Magellan) అను నతడు సముద్రయానమును జరిపి భూమిని చుట్టివచ్చువరకును భూమి శూన్యములో వ్రేలాడుచున్న గోళమని ఎవరును నమ్మలేదు. అయితే ప్రవక్తయైన యెషయా ఇట్లు లిఖించెను. "ఆయన భూమండలము మీద ఆసీనుడై యున్నాడు" (యెష 40:22). ఆయన మహాజలములమీద మండలము (circle) ను నిర్ణయించెను." అని సొలొమోను చెప్పెను (సామె 8:27). లూకా సువార్త 17వ అధ్యాయములో యేసుక్రీస్తు ఆయన రెండవ రాకడనుగూర్చి చెప్పియున్నాడు. "ఆకాశముక్రింద ఒక దిక్కునుండి మెరుపు మెరిసి, ఆకాశముక్రింద మరియొక దిక్కున కేలాగున ప్రకాశించునో ఆలాగున మనుష్యకుమారుడు. తన దినమున ఉండును" (లూకా 17:24). ఆయన రాకడ మెరుపుమెరిసినంత త్వరగా యుండునని ఇక్కడ క్రీస్తు నుడివియున్నాడు. అయితే తరువాత ఆయన చెప్పిన సంగతి గమనించుము. ఆయన వచ్చునప్పుడు కొందరు నిద్రించుచుందురు - అనగా అది వారికి రాత్రిసమయము. కొందరు పని చేయు చుందురు. అది వారికి పగటి సమయము. భూమి గుండ్రముగా నుండుటవలననే యేసు చెప్పిన సంగతి సాధ్యము. భూమ్యార్థ గోళములలో ఒకప్రక్క రాత్రి అయినయెడల రెండవ దానియందు పగలు అను సంగతి మనకు తెలిసినదే. పరిశుద్ధాత్మ సహా

యము లేకుండ ఆయా వైజ్ఞానిక సంగతులను మానవులు అనాఁ
వ్రాసియుండుట సాధ్యముకాని పని.

బైబిలునందున్న వైజ్ఞానిక సంగతులన్నియు ముచ్చటించు
కొనుటకు మనకు సమయము సరిపోదు. ఆయా కాలములందున్న
మిక్కిలి జ్ఞానవంతులకైనను శాస్త్రము తెలియని దినములలో మనము
చూచిన గంభీర సత్యములను ఆయా దైవజనులు వ్రాసిరి. మూర్ఖత్వము,
అనాచారము ఎక్కువగా ప్రబలిన కాలములందా సంగతులు లిఖింప
బడెను. ఆయా లేఖకులు వారి స్వజ్ఞానము నుపయోగించి యుండలేదనుట
మనము బహుగా ఎరిగినదే "మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో కాక,
ఆత్మసంబంధమైన సంగతులను, ఆత్మసంబంధమైన సంగతులతో సరిచూ
చుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటినిగూర్చియే మేము బోధించు
చున్నాము" అని అపొ. పౌలు మనకు చెప్పుచున్నాడు (1 కొరి 2:13).

---

ఆమె నారి యనబడును-4

## అత్తగా యుండుట

### *(To be a Mother-in-law)*

అత్తలనుగూర్చి అనేక ఛలోక్తులు ప్రబలియున్నాయి. అనేక
సందర్భాలలో ఈ ఛలోక్తులు సత్యమైనవి కావు. ఒక్కొసారి అవి
గోరంతలు కొండంతలుగా చెప్పబడతాయి. అయితే పొగఉన్నచోట
నిప్పుంటుందనే మాట నమ్మతగినదే. కొందరు అత్తలు అవివేకంగా
ప్రవర్తించియుండకపోతే వారినిగూర్చిన కట్టుకథలు వ్యాపించియుండక
పోవును.

కొన్ని సందర్భాల్లో, తమ పిల్లలు పెద్దవారై పోవుచున్నారనే
వాస్తవానికి తలిదండ్రులు, ముఖ్యంగా తల్లులు అలవాటుకాలేరు. తమ
పిల్లలు పెద్దవారు కావాలనే ఆసక్తి వారికున్నా సరే, పిల్లలు పెద్దవారై
తలిదండ్రులమీదా ఆధారపడడం తక్కువయ్యేకొలదీ, మానసికంగా

ఈ ప్రస్తావాన్ని వారంగీకరించలేరు. తల్లులకు యిది కష్టమైన సంగతి. తమ కుమారులు వివాహం చేసికొని కోడండ్రను యింటికి తీసికొని వస్తారు. లేదా వేరే సంసారం పెడతారు, తమ గృహాన్ని నెలకొల్పుతారు. ఇట్టి సందర్భంలో కుమారుడు తల్లిపై గాక తన భార్యపై ఎక్కువ మక్కువ కలిగియుండడం తల్లి గమనిస్తాది. తత్ఫలితంగా ఆమె విసర్జించబడినదాననని తలంచవచ్చు. ఒక విధమైన అసూయ బయలుదేరి సంఘర్షణకు, శతృత్వానికి దారితీస్తాది. యిది భార్యాభర్తలకు, కుటుంబములోని యితర సభ్యులకు మధ్య జగడానికి, అంతులేని సమస్యలకు దారితీస్తాది.

క్రొత్తగా వచ్చిన కోడలు చేసే యింటిపనులను గూర్చి, వంట పనులను గూర్చి తెలివిలేని అత్తమాత్రమే సణుగుతాది. కోడలిని దుర్వినియోగపరచి ఒక బానిసగా తయారుచేయ ప్రయత్నిస్తాది. ఇట్టి అన్యాయమైన ప్రవర్తన కొనసాగేకొలదీ విద్వేష భావాలు పెరుగుతాయి.

అయితే క్రైస్తవురాలైన అత్త ఎట్లు ప్రవర్తిస్తాది? అనుభవపూర్వకమైన స్త్రీ గనుక, "మనుష్యులు మీకేలాగు చేయవలెనని మీరు కోరుదురో ఆలాగు మీరును వారికి చేయుడి" యని క్రీస్తు చెప్పిన సూత్రాన్ని ఆమె బాగుగా పాటించునదై యుంటాది (లూకా 6:31). ప్రజలందరు ఈ గొప్ప సూత్రాన్ని పాటిస్తే మానవులలో కలిగే ప్రతివిధమైన సమస్యలు పరిష్కారం కాగలవు. తాను కోడలిగా యున్నప్పుడు హింసింపబడాలని ఏ అత్త అనుకొనియుంటాది? తన కుమార్తె హింసింపబడాలని, బాధింపబడాలని ఏ తల్లి అనుకొంటాది? ఏ స్త్రీ కూడ అట్టి విధమైన బాధను తనకొరకుగాని తన కుమార్తెకొరకు గాని కోరుకోదు. గనుక క్రైస్తవురాలైన స్త్రీ తన కుమారుని భార్యను ఏవిధంగాను బాధపెట్టదు.

వివాహంలో దేవుని సంకల్పాన్ని గ్రహించిన అత్త తన కుమా

రుని ప్రేమానురాగములకొరకు కోడలితో పోటీ పడదు. ప్రేమ వివిధములుగా యుండునని, భార్యయెడల భర్తకున్న ప్రేమకు తల్లియెడల కుమారునికున్న ప్రేమకు వ్యత్యాసమున్నదని ఆమె ఎరుగును. గనుక ఆమె ప్రేమకొరకు పోటీ పడదు.

భార్య భర్తలిరువురు వివాహంలో శరీరములోను, హృదయములోను, సంకల్పములోను ఏకము కావాలని దేవుడు సంకల్పించాడు. తల్లి కుమారుని నిజముగా ప్రేమించునదైతే, భార్య యిప్పుడతనిలో ఒక భాగమని గ్రహించి కుమారుని ప్రేమించినట్లే కోడలినికూడ ప్రేమిస్తాది. కోడలని బాధపెట్టి ఆమెను సరిగా చూచుకోకపోతే, నిజానికి తన కుమారునినే బాధపెట్టినట్లగునని ఆమె గ్రహిస్తాది. కోడలిని ప్రేమించకపోతే తల్లి కుమారులమధ్య యథార్థమైన ప్రేమ ఎట్లుంటాది?

మానవసంబంధ బాంధవ్యములలోకూడ దేవుని నియమాలు మనకు నడిపింపు నిస్తాయి. "చిన్నపిల్లలారా, మాటలతోను నాలుకతోను కాక క్రియలతోను సత్యముతోను ప్రేమింతము". "మనము ఒకనినొకడు ప్రేమింతము; ఏలయనగా ప్రేమ దేవునిమూలముగా కలుగుచున్నది" (1 యోహాను 3:18; 4:7). క్రైస్తవ అత్తలు తమ హృదయాల్లో దేవుని ప్రేమను కలిగియుంటే, తమ సొంత కుమార్తెల వలె కోడండ్రను ప్రేమిస్తారు. తల్లులవలె ప్రవర్తిస్తారు.

—బెట్టీ ఛోట్.

---

## రాజ్యము రాబోవుచున్నదా?

*(Is the Kingdom Coming ?)*

క్రీస్తు ఈ లోకానికి త్వరలో తిరిగివచ్చి తన రాజ్యాన్ని స్థాపించబోవుచున్నాడా? అప్పుడప్పుడు ఇశ్రాయేలు దేశములోను, అరబ్ దేశాలలోను జరిగే సంఘటనలను చూచి కొందరు, క్రీస్తు త్వరలో

రాబోవుచున్నాడని, తన రాజ్యాన్ని స్థాపించబోవుచున్నాడని చెప్పుచుంటారు. అయితే వారొక సంగతిని మరచారు - క్రీస్తు 1900 సంవత్సరముల క్రితమే తన రాజ్యాన్ని స్థాపించాడు.

మార్కు 9:1లో యేసు తన శిష్యుల కిట్లు చెప్పాడు: "ఇక్కడ నిలిచియున్న వారిలో కొందరు దేవునిరాజ్యము బలముతో వచ్చుట చూచువరకు మరణమును రుచి చూడరు". అక్కడ నిలబడి ఆయన మాటలను వినుచున్న వారి జీవితకాలములోనే దేవుని రాజ్యము వచ్చునని యేసుప్రభువు వారికి చెప్పాడు. యేసుదగ్గర అక్కడ నిలబడియున్న వారందరు చనిపోయి ఇప్పటికి చాల శతాబ్దము లయ్యింది. గనుక రాజ్యము ఎప్పుడో భవిష్యత్తులో రాదు. యేసు ఆమాటలు చెప్పిన కొద్ది కాలములోనే రాజ్యము స్థాపించబడి యుండవలసినది.

కొలస్స 1:13లో, "ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములోనుండి విడుదలచేసి తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను" అని పౌలు చెప్పాడు. కొలస్సయలోని క్రైస్తవులకు పౌలు ఈ పత్రిక వ్రాయకముందే రాజ్యము స్థాపించబడియున్నట్లు ఈ వచనము మనకు తెలియజేయుచున్నది. పౌలును మిగతా క్రైస్తవులను ఆ రాజ్యములో నివాసులుగా యుండిరి.

గనుక రాజ్యము మార్కు 9:1 తరువాత, కొలస్స 1:13కు ముందు స్థాపించబడి యుండెను. క్రీస్తు రాజ్యము వచ్చిన కాలాన్ని గూర్చి మన మేమి ఊహాగానములు చేయ నవసరం లేదు. యేసు సమాధినుండి పునరుత్థానుడై తిరిగి లేచిన 7 వారముల తరువాత పెంతెకొస్తునాడు యెరూషలేములో అది బలముతో వచ్చింది. ఆనాటి సంఘటనలుఅపొ. కా.2 అధ్యాయములో రికార్డు చేయబడినవి. ఆ దినమందు మూడు వేల మంది సువార్తకు లోబడిరి. సంఘము, లేక రాజ్యము ఆనాడే ఆరంభ మయ్యింది.

క్రీస్తు మరల వచ్చునా? అపొ.కా. 1:11 ఆయన మరల వస్తాడని చెప్పుచున్నది. అయితే ఆయన భూమిమీద ఉండి ఒక రాజ్యాన్ని పాలిస్తాడని లేఖనములు చెప్పుటలేదు. ప్రకటన 20వ అధ్యాయంలో క్రీస్తు భూమిమీదికి వచ్చే సంగతి ఏమీ చెప్పబడలేదు.

రాజ్యము స్థాపించబడియున్నది. క్రీస్తు ఇప్పుడు రాజుగా పాలించుచున్నాడు. క్రీస్తు మరల వచ్చినప్పుడు రాజ్యాన్ని స్థాపించడానికి గాక, "ఆయన సమస్తమైన అధికారమును బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును; అప్పుడు అంతము వచ్చును" (1 కొరింథీ 15:24). క్రీస్తు రాజ్యమే క్రీస్తు సంఘము. క్రీస్తు సంఘాన్ని కనుగొంటే ఆయన రాజ్యాన్ని కనుగొన్నావు.

—రోయిస్ ఫ్రెడరిక్.

---

Regd. No. H/KD—45/KD. H.O.

From
SATYA WAKKU
P.O. Box. 80
KAKINADA-533 001

TO

..............................................
..............................................
..............................................
..............................................